క్లుప్తంగా

6న మండల సర్వసభ్య సమావేశం

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 6వ తేదీన ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించనున్నామని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం సోమవారం తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అతిథిగా హాజరు కాను న్నారని పేర్కొన్నారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

క్రీడాకారులకు అభినందన



కరాటే క్రీడాకారులను అభినందిస్తున్న నాయకులు

చీపురుపల్లి: జిల్లా కేంద్రంలో ఈనెల 1న నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పట్టణానికి చెందిన షేక్ నజీర్, జి.గణేశ్, పి.బాలాదిత్య, ఎల్.హితేశ్‌కుమార్, వై.దిలీప్, టి.నితీష్, వి.జశ్వంత్ చక్కని ప్రతిభ కనబరిచి వివిధ స్థానాల్లో నిలిచారు. వీరిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సోమవారం అభినందించారు. జ్ఞాపికలు అందజేసి, భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆశీర్వదించారు. ఆపార్టీ నాయకులు పతివాడ రాజారావు, దాలయ్య, ప్రభాత్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు



లబ్ధిదారుడికి పింఛన్ అందజేస్తున్న వంశీకృష్ణ

చీపురుపల్లి: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూరు చేస్తోందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తనయుడు వంశీకృష్ణ అన్నారు. పట్టణంలో పలువురికి నూతనంగా మంజూరైన పింఛన్లను స్థానిక ఎంపీ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అరకొరగా అమలు చేసిన పథకాలను సైతం జన్మభూమి కమిటీలు ప్రజల నుంచి లంచాలు తీసుకుని ఇచ్చేవారని గుర్తు చేశారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పథకాల కోసం ఎ లాంటి పైరవీలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. అర్తమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్, జిల్లా టెలీకాం బోర్డు సభ్యుడు ఇప్పిలి తిరుమల, మల్లెంపూడి శ్రీను పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం రేపు

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ మండల విస్తృత స్థాయి సమావేశం ఈనెల 4వ తేదీ సాయంత్రం నెలివాడ జంక్షన్ వద్ద ఓ కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండ ల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, ఎంపీపీ చల్లా చలంనాయుడు సోమవారం తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య హాజరు కానున్నారని చెప్పారు. పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు,సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పొటాష్‌కు ప్రత్యామ్నాయం జిల్లేడు కషాయం



జిల్లేడు కషాయం తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రకృతివ్యవసాయ సిబ్బంది

వేపాడ: పంటలకు అందించే రసాయన ఎరువు పొటాషియంకు ప్రత్యామ్నాయంగా జిల్లేడు కషాయాన్ని వినియోగించాలని ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ సన్యాసమ్మ రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జిల్లేడు కషాయం తయారీ, వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై కుమ్మపల్లి క్లస్టర్ పరిధి భర్తవానిపాలెంలో రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలకు జిల్లేడు కషాయం పిచికారీ చేయడం వల్ల మొక్కల్లో పొటాషియం ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ఒక డ్రమ్ములో 200 లీటర్ల నీటిని తీసుకుని అందులో 10 కిలోల జిల్లేడు ఆకులు, గోమూత్రం కలిపి రెండు రోజుల నిల్వ ఉంచితే జిల్లేడు కషాయం తయారవుతుందని వివరించారు. 100 లీటర్ల నీటికి అయిదు లీటర్ల కషాయం ద్రావణం కలిపి పంటలకు పిచికారీ చేసుకోవాలని సూచించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

శృంగవరపుకోట: తమ సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల స్థానిక ఆర్టీసీ కాంప్లెక్సు ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష, కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రతి నెలా ఒకటోతేదీన జీతాలు జమ చేయాలని, వేతనాలు పెండింగ్ ఉంచవద్దని ప్లకార్డులు ప్రదర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెచ్ఆర్ఏ, డీఏ అమలు చేసి వేతనాలు పెంచాలని, పదవీ విరమణ వయస్సు 62కు పెంచాలని, డిమాండ్ చేశారు.

ఘనంగా గాంధీ జయంతి

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వ ర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గజపతినగరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన వేడు కల్లో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మాట్లాడుతూ గాంధీజి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని అన్నారు. కొత్తవలస తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహానికి ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు తదితరులు పూలమాలలు వేశారు. అలాగే పలు చోట్ల భారతదేశ రెండవ ప్రధాన మంత్రిగా పనిచేసిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు.

సాక్షి నెట్‌వర్క్



గజపతినగరం: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు, తదితరులు



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మహాత్ముడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యం సంఘం నాయకులు



బొండపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, మండల అధికారులు



చీపురుపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీటీసీ శిరీష, వైఎస్సార్‌సీపీ నాయకులు అనంతం, శ్రీనివాసనాయుడు



చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి ఎంఈఓ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



గుర్ల: గుర్లలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షుడు రమణమూర్తి, తదితరులు



దత్తిరాజేరు: కె.కృష్ణాపురంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న పోరలి పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు



గుర్ల: ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు



వేపాడ: ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ అప్పారావు, అధికారులు



గంట్యాడ: ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ హైమావతి



జామి: మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీఓ సతీష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవికుమార్



మెంటాడ(గజపతినగరం రూరల్): ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక



లక్కవరపుకోట: చందులూరు హైస్కూల్‌లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు



చీపురుపల్లి రూరల్(గరివిడి): గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



కొత్తవలస: కంటకాపల్లిలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



చీపురుపల్లి: చీపురుపల్లి మేజర్ పంచాయతీ కార్యాలయంలో బాపూజీ జయంతి వేడుకలు



లక్కవరపుకోట: తలారి గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ



చీపురుపల్లి రూరల్(గరివిడి): కొండపాలెం సచివాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేజర్ పంచాయతీ సర్పంచ్, తదితరులు



మెంటాడ(గజపతినగరం రూరల్): పిడిశీల గ్రామంలోని పాఠశాలలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ మాదవి, స్థానికులు



గజపతినగరం: గజపతినగరంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి బియ్యం ప్యాకెట్లు అందజేస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్పీటీసీ తవుడు



గజపతినగరం: గజపతినగరం బీజేపీ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



గజపతినగరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు



శృంగవరపుకోట: మండలపరిషత్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

గాంధీ అడుగుజాడల్లో నడవాలి

జామి: ప్రతి ఒక్కరూ మహాత్మ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని సీబీఐ మాజీ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ అన్నారు. జాగరం గ్రామంలో మాతృభూమి సేవాసంఘం, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీతో కలిసి సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే అహింసకు దూరంగా ఉంటూ శాంతియుత మార్గంలో నడవాలన్నారు. చెరువుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు జేడీ ఫౌండేషన్ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంత రం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన,వైద్య శిబిరాలను సందర్శించారు. పలు స్వచ్ఛంద సేవాసంస్థల సభ్యులను సత్కరించారు.ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తినాయుడు, అధ్యక్షుడు జె.ఈశ్వరప్రసాద్, మాతృభూమి సేవాసంస్థ నిర్వాహకులు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

పరిశుభ్రత పాటిద్దాం..



చెత్త, పిచ్చిమొక్కలను తొలగిస్తున్న సుధారాణి, వంశీకృష్ణ

చీపురుపల్లి: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అద్దూరివీధి, రుంకానవీధి తదితర ప్రాంతాల్లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తనయుడు వంశీకృష్ణతో కలిసి సోమవారం ఆమె శ్రమదానం చేశారు.ఆయా ప్రాంతాల్లో చెత్త చెదారం, పిచ్చి మొక్కలు తొలగించారు.

సుపథ కృషి అభినందనీయం

లక్కవరపుకోట: మాతృభాష, సంస్కృతి సంప్రదాయాలు, మానవతా విలువల పరిరక్షణకు సుపథ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. సుపథ స్వచ్ఛంద సంస్థ 20వ వార్షికోత్సవాన్ని మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల్లో ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పద్య,శ్లోకపఠనం, గేయాలపన, వ్యాసరచన, ప్రహేళిక, వేదపఠనం, వర్ణమాల, గుణింతాలు, దిత్వాక్షరాలు, సంయుక్తాక్షరాలు,తెలుగు అంకెలు తదితర అంశాలపై ఇటీవల సుపథ పరీక్షలు నిర్వహించారు. సుమారు 600 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎమ్మెల్సీ రఘురాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వార్షికోత్సవంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సుపథ సంస్థ వ్యవస్థాపకుడు యు.వి.ఎ.ఎన్.రాజు, ఎంఈఓ సీహెచ్. కూర్మారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కూరాకుల రమాకుమారి, సుపథ సంస్థ నిర్వాహకులు ఎ.శ్రీహరిశర్మ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు

11 నుంచి 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి'

- ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై నెలరోజుల పాటు ప్రచారం
- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యేలు అప్పలనరసయ్య, కడుబండి

గజపతినగరం/ కొత్తవలస:

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి, మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి'.? కార్యక్రమాన్ని గ్రామాల్లో ఈనెల11 నుంచి నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడు బండి శ్రీనివాసరావు తెలిపారు. గజపతినగరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం, కొత్తవలసలోని ఎమ్మెల్యే కడు బండి క్యాంపు ఆఫీస్‌లో ఆయా మండలాల పార్టీ విస్తృతస్థాయి సమావేశాలను సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 11వ తేదీ నుంచి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జేసీఎస్ కన్వీనర్లు, పార్టీ మండల అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు అంతా పల్లెబాట పట్టాలని సూచించారు. రోజుకో గ్రామ సచివాలయాన్ని ఎంపిక చేసుకుని, ఆ సచివాలయాలను సందర్శించి, పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను పరిశీలించాలని చెప్పారు.ఆయా గ్రామాల్లో పెద్దల సమక్షంలో పార్టీ జెండా ను ఎగురవేయాలని దిశానిర్దేశం చేశారు. జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ గ్రామాల్లో బోర్డులు ప్రదర్శించాలని, అనంతరం ఆ గ్రామంలో రాత్రి సహపంక్తి భోజనాలు చేసి నిద్రచేయాల్సి ఉం టుందని అన్నారు. మరుసటి రోజు ఉదయాన్నే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, మన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలన్నది వివరంగా చెప్పాలన్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే, సమస్యను తెలుసుకొని పరిష్కరించి, పథకాలు అందేలా చూడాలని చెప్పారు. కార్యక్రమం విజయవంతానికి ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కొత్తవ లసలో నిర్వహించిన సమావేశం లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబులు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గజపతినగరంలో నిర్వహించిన సమావేశంలో జెడ్పీటీసీ గార తవుడు, మాజీ జెడ్పీటీసీ మక్కువ శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, సీనియర్ నాయకులు కరణం ఆదినారాయణ,మండల సురేష్, బెల్లాన త్రినాథరావు, మంత్రి నర్సింగరావు, రెడ్డి పద్మావతి, గిడిజాల కామునాయుడు, కె.సుబ్రహ్మణ్యం, చల్లా అర్జున్, కర్రి రామునాయుడు, ఎస్.పైడిరాజు, గేదెల ఈశ్వరరావు, లెంక గణేష్, కొత్తవలసలో ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ రామస్వామి, సర్పంచ్‌లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



గజపతినగరం: పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



కొత్తవలస: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

నేటి కార్యక్రమాలు

వేపాడ:మండల కేంద్రంలోని చెరుకు కాటావద్ద వైఎస్సార్‌సీపీ మండల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం నిర్వ హించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రారంభమయ్యే సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, నామినే టెడ్ పదవుల్లో ఉన్నవారు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

కొండగంగుబూడిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి సచివాలయ పరిధిలో మంగళవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కార్యాలయం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఎమ్మెల్యే శ్రీని వాసరావు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలు వివరించడంతో పాటు వారి సమస్యలు తెలుసుకోనున్నారని పేర్కొన్నారు. సంబంధిత సచివాలయ సిబ్బంది, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నెలివాడ, చినకాదలో ఆరోగ్య సురక్ష శిబిరాలు

బొండపల్లి/ దత్తిరాజేరు: బొండపల్లి మండలంలోని నెలివాడ, దత్తిరాజేరు మండలంలోని చినకాద గ్రామాల్లో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓలు వై.వి.రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. వైద్యనిపుణులు శిబిరంలో అన్నిరకాల వైద్యపరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేస్తారని, శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు.